187) వరాళి

ప|| ఇతరుల దూరనేల యెవ్వరూ నేమిసేతురు | మతి వారూ దమవంటిమనుజులేకాక ||

చ|| చేరి మేలుసేయ గీడుసేయ నెవ్వరు గర్తలు | ధారుణిలో నరులకు దైవమేకాక |
సారె దనవెంట జనుదెంచేవా రెవ్వరు | బోరున జేసినపాపపుణ్యాలేకాక ||

చ|| తొడగి పొగడించాను దూషించా ముఖ్యులెవ్వరు | గుడిగొన్న తనలోనిగుణాలేకాక |
కడుగీర్తి నపకీర్తి గట్టెడివా రెవ్వరు | నడచేటితనవర్తనములేకాక ||

****************************************************************************************************



****************************************************************************************************

చ|| ఘనబంధమోక్షాలకు కారణ మిక నెవ్వరు | ననిచిన జ్ఞానాజ్ఞానములే కాక |
తనకు శ్రీవేంకటేశు దలపించేవా రెవ్వరు | కొనమొద లెఱిగినగురుడేకాక ||